# టీఎస్ టెట్

## పేపర్ – 2: సోషల్ స్టడీస్

## మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మార్కులు: 150**

**1.** శైశవదశకు సంబంధించి కింది వాక్యాల్లో సత్యం కానిది

1) శైశవదశలోని శిశువు 2 సంవత్సరాల కాలానికి పుట్టిన బరువుకు దాదాపు 4 రెట్లు పెరుగుతాడు.

2) జ్ఞానేంద్రియ వికాసం అభివృద్ధి చెందుతుంది, స్పర్శాజ్ఞానం ప్రారంభమవుతుంది.

3) సాంఘిక వికాసం కేవలం కుటుంబానికి మాత్రమే ఏర్పాటు చేసుకునే దశ.

4) ముద్దు పలుకులు ప్రారంభమవుతాయి.

**2.** తెలుగును బాగా చదవగలిగే పునీత్ అనే బాలుడు కన్నడం చదవాల్సి వచ్చినప్పుడు సులభంగానే చదువుతున్నాడు. థార్న్‌డైక్ ప్రకారం ఈ అభ్యసన బదలాయింపునకు సరైన కారణమేది?

1) పై రెండు భాషాపరివిషయాల్లో సామాన్యీకరణం వల్ల బదలాయింపు ప్రక్రియ జరగవచ్చు, జరగకపోవచ్చు.

2) బాలుడు రెండు అంశాల మధ్య ప్రాధాన్యాన్ని గుర్తించడం వల్ల బదలాయింపు జరగదు.

3) రెండు భాషల్లోనూ సారూప్యం ఉండటం వల్ల బదలాయింపు జరుగుతుంది.

4) ఏదీకాదు

**3.** ఒక ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు భాష నేర్పించే క్రమంలో శ్రవణం, భాషణం, పఠనం నేర్పి వీటిన్నింటి సహకారంతో లేఖనాన్ని పరిచయం చేస్తే ఆ ఉపాధ్యాయుడు అనుసరించిన వికాస సూత్రమేది?

1) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టానికి సాగుతుంది
2) వికాసం క్రమానుగతమైన చర్య
3) వికాసం అన్ని దశల్లో ఒకే రకంగా జరగదు
4) వికాసం సంచిత స్వభావాన్ని కలిగి ఉంటుంది

**4.** జ్ఞాననిర్మాణం ప్రధాన అంశంగా ఉన్న సాంఘిక – సాంస్కృతిక అభ్యసనంలోని పరస్పర బోధనాంశంలోని సోపానాలు వరుసగా

1) ప్రశ్నించడం, స్పష్టీకరించడం, సంక్షిప్తీకరించడం, ప్రాగుక్తీకరించడం

2) స్పష్టీకరించడం, ప్రశ్నించడం, సంక్షిప్తీకరించడం, ప్రాగుక్తీకరించడం

3) ప్రశ్నించడం, సంక్షిప్తీకరించడం, ప్రాగుక్తీకరించడం, స్పష్టీకరించడం

4) ప్రశ్నించడం, సంక్షిప్తీకరించడం, స్పష్టీకరించడం, ప్రాగుక్తీకరించడం

**5.** 10వ తరగతికి చెందిన విద్యార్థి బాగా చదవగలడు కాని తన ఉపాధ్యాయుడు వ్యక్తపరిచిన పాఠ్యాంశాన్ని సరిగా అర్థం చేసుకోవడంలోనూ, అడిగినప్పుడు తిరిగి వాటిని చెప్పడంలోనూ సామర్థ్యం లేకపోవడం అనేది ఏ రకమైన సమస్యగా గుర్తించవచ్చు?

1) డిస్ లెక్సియా
2) డిస్ గ్రాఫియా
3) డిస్ కాల్కులియా
4) డిస్ ఫేసియా

**6.** మోహిత్ అనే 3వ తరగతి విద్యార్థి వేద సంస్కృతిని చదవలేదు కానీ, రామాయణ భగవద్గీతలోని శ్లోకాలను బాగా చెప్పగలడు. ఈ రకమైన అందరూ మెచ్చుకునే స్మృతిని ఏ విధంగా గుర్తించవచ్చు?

1) ఉద్దేశాత్మక తార్కిక స్మృతి
2) స్వల్పకాలిక స్మృతి
3) బట్టీ స్మృతి
4) త్వరిత సమైక్య స్మృతి

**7.** గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు వారు చదివే వాతావరణం, సంస్కృతిపై ఆధారపడతాయి. ఈ నిశ్చితాంశంలో పరతంత్ర చరం, జోక్య చరం వరుసగా...

1) వాతావరణం – విద్యార్థుల ఆసక్తి
2) గ్రామీణ సంస్కృతి – విద్యార్థుల్లోని సామర్థ్యాలు
3) విద్యార్థుల్లోని సామర్థ్యాలు – విద్యార్థుల ఆసక్తి
4) విద్యార్థుల ఆసక్తి – వాతావరణం, సంస్కృతి

**8.** కిందివాటిలో పరికరాత్మక నిబంధిత అభ్యసనానికి చెందని అంశమేది?

1) ప్రతిఫలం ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది.
2) అసహజ ప్రతిస్పందనకు నిబంధిత ఉద్దీపనకు మధ్య సంసర్గం జరుగుతుంది.
3) తనంతట తానుగా వదిలిన ప్రతిస్పందనలు ఉంటాయి. వీటిని ఉద్గమాలు అంటారు.
4) థార్న్‌డైక్ ఫలిత నియమాన్ని ప్రతిబింబిస్తుంది.

**9.** ఆకాశంలో ఎగిరే పక్షులను రోజూ చూసే బాలుడు నూతనంగా పట్టణ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆకాశంలో ఎగిరే హెలికాప్టర్‌ను చూసి గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని హెలికాప్టర్‌ను పక్షి అని సంబోధిస్తే 'పియాజే' ప్రకారం దీన్ని ఏ భావనగా పేర్కొనవచ్చు?

1) అనుగుణ్యత
2) వ్యవస్థీకరణం
3) సాంశీకరణం
4) వస్తుస్థిరత్వ భావన

**10.** అందంగా లేని, నలుపుగా ఉన్న ఒక అమ్మాయిని తోటి విద్యార్థులు హేళనగా మాట్లాడితే ఆ అమ్మాయి "నలుపు మంచి రంగే నలుపు నారాయణుడు మెచ్చు" అని చెప్పడంలో ఉపయోగించుకున్న రక్షక తంత్రమేది?

1) పరిహారం
2) ప్రక్షేపణం
3) హేతుకీకరణం
4) వ్యక్తీకరణం

**11.** 'ప్రత్యక్ష పునర్ వ్యవస్థీకరణ' జ్ఞానంలో, సమగ్ర అంశ జ్ఞానంలో ఏ అంశాలనైనా అందించాలనే భావనతో రూపొందించిన "Productive thinking" గ్రంథ రచయిత ఎవరు?

1) కోఫ్కా
2) కోహెలర్
3) వర్థిమర్
4) లెవిన్

**12.** సాంఘిక, సాంస్కృతిక అభ్యసనానికి సంబంధించి విద్యార్థిలో కలిగే అభ్యసనానుభవాల అంశాల్లో సరైంది?

1) అభ్యాసకుడి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా పరిసరాలకు అవసరమైన జ్ఞానాన్ని నిర్మించడం
2) ఉపాధ్యాయుడిలోని జ్ఞానాన్ని విద్యార్థికి యథాతథంగా అందించడం.
3) అభ్యాసకుడు సాంఘిక సాంస్కృతిక పరిసరాలతో ప్రతిచర్యను చెంది తనకు తానుగా స్వయం జ్ఞానాన్ని నిర్మించుకోవడం
4) యాదృచ్ఛిక అభ్యసనం గురువు ఆధారంగా మాత్రమే జరగదు.

**13.** ప్రజ్ఞాపరీక్ష లక్షణంలో సరికాని దాన్ని గుర్తించండి.

1) రావెన్స్ స్టాండర్డ్ ప్రోగ్రెసివ్ మాట్రిసెస్ పరీక్ష – సామూహిక, శక్తి పరీక్ష
2) వెష్లర్ ఇంటిలిజెన్స్ స్కేల్ ఫర్ చిల్డ్రన్ – శాబ్దిక, శాబ్దికేతర సామూహిక పరీక్ష
3) ఆర్మీ అల్ఫా పరీక్ష – శాబ్దిక, వేగ పరీక్ష
4) ఆర్మీ బీటా పరీక్ష – సామూహిక, నిష్పాదనా పరీక్ష

**14.** కిందివాటిలో వైఖరులను కొలిచే మాపని ఏది?

1) స్ట్రాంగ్ ఔద్యోగిక అభిరుచి మాపని
2) సెమాంటిక్ డిఫరెన్షియల్ స్కేల్
3) బొగార్డెస్ సాంఘిక అంతరాల మాపని
4) వెష్లర్ ప్రజ్ఞామాపని

www.eenadupratibha.net

**15.** తరగతి గదిలో పాఠాలను రాము బాగా అర్థం చేసుకోగలడు, బాగా ఆటలు ఆడగలడు. తోటి విద్యార్థులతో సక్రమమైన, సాంఘిక అంశాలను చూపలేడు. కానీ తోటి విద్యార్థులోకెల్లా అత్యధిక క్రీడా నైపుణ్యాన్ని చూపగలడు.

ఇందులోని వైయక్తిక భేదమేమిటి?

1) వ్యక్తంతర్గత భేదం　　2) వ్యక్తంతర భేదం

3) వ్యక్తంతర అంతర్గత భేదం　　4) వ్యక్తంతర్గత, అంతర భేదం

**16.** వ్యక్తి వైఖరి, అభిరుచిని ప్రతిబింబించే 'ధర్మో రక్షితి రక్షతః', 'వృక్షో రక్షతి రక్షితః' అనే అభ్యసనా బదలాయింపు సిద్ధాంతమేది?

1) ఆదర్శాల సిద్ధాంతం　　2) సామాన్యీకరణ సిద్ధాంతం

3) ట్రాన్స్‌పొజిషన్ సిద్ధాంతం　　4) సమరూప అంశాల సిద్ధాంతం

**17.** కౌమార దశలోని వ్యక్తి ఉద్వేగాంశాలను పరిశీలించదలచిన ఒక ఉపాధ్యాయుడు ప్రశాంత్ అనే విద్యార్థిని 13వ సంవత్సరం నుంచి వరుసగా 14, 15, 16, 17, 18 సంవత్సరాల వరకు పరిశీలిస్తే ఆ ఉపాధ్యాయుడు ఎన్నుకున్న పద్ధతి ఏది?

1) తిర్యక్ పద్ధతి　　2) వ్యక్తి అధ్యయన పద్ధతి　　3) సర్వే పద్ధతి　　4) అనుదైర్ఘ్య పద్ధతి

**18.** మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనంలో మంచి మార్కులు సాధించిన ఒక విద్యార్థి, ఆ ఆనందంలో రెండో నిర్మాణాత్మక మూల్యాంకనంలో సక్రమ కృషి చేయకపోవడంతో మార్కులు తగ్గాయి. ఈ పరిస్థితిని థారన్‌డైక్ ఏ నియమంతో పోల్చవచ్చు?

1) సంసిద్ధతా నియమం　　2) ఉపయోగితా నిమయం

3) నిరూపయోగితా నియమం　　4) ఫలిత నియమం

**19.** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోద్బలం లేకుండా కేవలం తన బాధ్యతను గుర్తించి బాలుడు క్రమం తప్పకుండా ఇంటిపనిని చేస్తుంటే కోల్‌బర్గ్ ప్రకారం ఏ దశకు చెందిన వాడై ఉంటాడు?

1) మంచి బాలుడి నీతి

2) ఒప్పందాలు, వ్యక్తిగత హక్కులు ప్రజాస్వామికంగా అంగీకరించిన చట్టబద్ధనీతి

3) అధికారం, సాంఘిక క్రమాన్ని అనుసరించే నీతి

4) విధేయత శిక్ష

**20.** సార్వత్రిక వ్యాకరణ సిద్ధాంతాన్ని రూపొందించిన 'నోమ్ ఛోమ్‌స్కీ' గ్రంథం ఏది?

1) Syntactic structures　　2) Language and mind

3) Logical structure of Linguistic theory　　4) అన్నీ

**21.** ఒక విద్యార్థి మొదటి సంగ్రహణాత్మక (సమ్మేటివ్) పరీక్షకు ఒక ఆంగ్ల వ్యాసాన్ని 8 ప్రయత్నాల్లో నేర్చుకున్నాడు. అదే వ్యాసాన్ని రెండో సంగ్రహణాత్మక పరీక్షకు 7 ప్రయత్నాల్లో నేర్చుకుని సరిచేసుకోలేక మరొక ప్రయత్నంలో తిరిగి నేర్చుకున్నాడు. అయితే ఇతడి పొదుపు గణన ఎంత?

1) 100%　　2) 50%　　3) 25%　　4) 0%

**22.** 5వ తరగతి బాలుడు తన పాఠశాల గ్రంథాలయంలోని చందమామ, బాలమిత్ర లాంటి నీతి కథలను చదవడానికి అధిక ఆసక్తిని చూపుతున్నాడు. ఈ రకమైన ప్రేరణను ఎలా పేర్కొనవచ్చు?

1) సాధనా ప్రేరణ　　2) సహజ ప్రేరణ　　3) బహిర్గత ప్రేరణ　　4) అసాధారణ ప్రేరణ

**23.** మూడో తరగతి బాలుడు మొదట రామాయణంలోని శ్లోకాలు చదివాడు. కొద్ది రోజులకు తల్లిదండ్రుల ప్రోద్బలంతో మహాభారతంలోని శ్లోకాలను నేర్చుకోగా తనకు తెలియకనే కొద్ది రోజులకు రామాయణంలోని శ్లోకాలను మరిచిపోతాడు. ఈ బాలుడిలో జరిగిన అవరోధాన్ని ఏ రకంగా పేర్కొనవచ్చు?

1) తిరోగమన అవరోధం　　2) పురోగమన అవరోధం　　3) ధనాత్మక అవరోధం　　4) అమ్నీషియా

**24.** కిందివాటిలో విద్యాహక్కు చట్టం గురించి సరికాని అంశమేది?

1) ఈ చట్టం జమ్మూకశ్మీర్ మినహా దేశం మొత్తం మీద అమల్లో ఉంది.

2) ఈ చట్టంలో 38 సెక్షన్‌లు, 8 అధ్యాయాలు ఉన్నాయి.

3) ఈ చట్టం ఏప్రిల్ 1, 2010 నుంచి అమల్లోకి వచ్చింది.

4) ఈ చట్టం ప్రస్తుతం 28 రాష్ట్రాల్లో అమల్లో ఉంది.

**25.** అభ్యసనాంశానికి సంబంధించి సరికాని అంశమేది?

1) అభ్యసనం అనేది సంచితత్వాన్ని చూపే అంతర్గత ప్రక్రియ.

2) జీవికి స్వతహాగా అనుభవం ద్వారా ప్రవర్తనలో కలిగే తాత్కాలిక మార్పుల సంబంధంలేని శాశ్వత మార్పు.

3) ఇది సార్వత్రికమైంది, ప్రతి జీవిలోనూ జరిగే విచ్ఛిన్న ప్రక్రియ.

4) అభ్యసనం బదలాయింపు జరిగే ప్రక్రియ, ఇది ధనాత్మకం లేదా రుణాత్మకం కావచ్చు.

**26.** జాతీయ ప్రణాళికా చట్రం 2005 ప్రకారం ఒకటి, రెండు తరగతులకు ఉండాల్సిన మదింపు లేదా ఇంటి పని

1) ఎలాంటి ఇంటిపని ఇవ్వనవసరమే లేదు
2) రోజువారీ కొంత ఇంటి పని, కొంత మౌఖిక పరీక్ష
3) ఎలాంటి ఇబ్బంది లేని సరళమైన రాత పరీక్ష
4) కరికులమ్‌ను అనుసరించే సాధారణ పరీక్ష

**27.** ఒక వితంతువు కొంతకాలానికి పునర్వివాహం చేసుకోవాలని భావించినప్పుడు అవసరమయ్యే మార్గదర్శకత్వం ఏది?

1) విధాన మార్గదర్శకత్వం
2) ఔద్యోగిక మార్గదర్శకత్వం
3) వ్యక్తిగత మార్గదర్శకత్వం
4) పాఠశాల మార్గదర్శకత్వం

**28.** తోటి సహచరులతో ఎలాంటి నిర్ణయాలు పంచుకోకుండా తన నిర్ణయానికే అందరూ కట్టుబడి ఉండాలని, ఎవరికీ ఎలాంటి స్వేచ్ఛ ఇవ్వనని వ్యవహరించే నాయకత్వమేది?

1) సహభాగి నాయకత్వం
2) అనుజ్ఞ నాయకత్వం
3) నిరంకుశ నాయకత్వం
4) ప్రజాస్వామ్య నాయకత్వం

**29.** కిందివాటిలో తప్పుగా గుర్తించిన జత ఏది?

1) శైశవ దశ – నార్సిజంను ప్రదర్శించే వయసు

2) కౌమార దశ – శారీరక, ఉద్వేగ మార్పులు, ఒత్తిడి దశ

3) ఉత్తర బాల్యదశ – లింగ భేదాలు బాగా అర్థమయ్యే వయసు

4) పూర్వబాల్యదశ – పాలదంతాలు ఏర్పడే వయసు

**30.** ఒక బాలుడికి స్టేజి పైకెక్కి బాగా ఉపన్యసించాలని ఉంది. కానీ మాట్లాడాలంటే భయంగా ఉంది. దీన్ని ఏ సంఘర్షణగా చెప్పవచ్చు?

1) ఉపగమ – పరిహార సంఘర్షణ
2) పరిహార – పరిహార సంఘర్షణ
3) ఉపగమ – ఉపగమ సంఘర్షణ
4) ద్విఉపగమ – పరిహార సంఘర్షణ

**31.** తెలుగులో మణి ప్రవాళ శైలిని వాడిన తొలి కవి ఎవరు?

1) నన్నయ
2) పోతన
3) తిక్కన
4) సోమనాథుడు

**32.** తెలుగు భాషకు సంస్కృతంలో రాసిన వ్యాకరణ గ్రంథం

1) శబ్దరత్నాకరం
2) ఆంధ్రభాషాభూషణం
3) ఆంధ్ర శబ్ద చింతామణి
4) బాలవ్యాకరణం

**33.** పోతన చరిత్రము – పద్యకావ్య రచయిత ఎవరు?

1) కరుణశ్రీ
2) వానమామలై వరదాచార్యులు
3) గంగుల శాయిరెడ్డి
4) శేషం లక్ష్మీనారాయణాచార్య

**34.** "మాలతకు మాత సకల సంపత్సమేత" అంటూ భరతమాత గొప్పతనాన్ని చాటిన కవి ఎవరు?

1) గురజాడ 2) రాయప్రోలు 3) జాషువా 4) దాశరథి

**35.** పురాణ ఇతిహాసాల నుంచి చిన్న విషయాన్ని తీసుకుని వర్ణనలో పెంచి తీర్చిదిద్దేది?

1) కథానిక 2) శతకం 3) త్య్రర్థికావ్యం 4) ప్రబంధం

**36.** దాశరథి రంగాచార్య రాసిన ఏ నవలకు రాష్ట్ర సాహిత్య అకాడెమీ అవార్డు లభించింది?

1) మోదుగుపూలు 2) జీవనయానం 3) చిల్లర దేవుళ్లు 4) చందమామ

**37.** పాములపర్తి వెంకట నరసింహారావు జన్మస్థలం

1) వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి 2) కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర

3) వరంగల్ జిల్లా మడికొండ 4) కరీంనగర్ జిల్లా హనుమాజీ పేట

**38.** అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ లతో కూడిన చ, జ లు?

1) తాలవ్య చ, జ లు 2) వంత్య చ, జ లు 3) కంఠతాలవ్య చ, జ లు 4) ఏదీకాదు

**39.** 'గజ్జెల సప్పుడు ఇని ఆ సుట్టుపక్కల పిల్లలంత ఉరుక్కుంటొచ్చి సుట్టు జట్టుకున్నారు'. ఇది ఏ వాక్యం?

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) సంయుక్త వాక్యం 4) సమప్రాధాన్య వాక్యం

**40.** "సుదీర్ఘకాలం అణిచివేయబడిన జాతి ఆత్మ తన గొంతు వినిపిస్తుంది'? అని నెహ్రూ అన్నారు. ఇది ఏ వాక్యం?

1) ప్రత్యక్ష వాక్యం 2) పరోక్ష వాక్యం 3) కర్తరి వాక్యం 4) సందేహార్థక వాక్యం

**41.** విజయ్ పుస్తకం చదివి, నిద్రపోయాడు. ఇందులోని అసమాపక క్రియ?

1) శత్రర్థకం 2) క్త్వార్థం 3) చేదర్థకం 4) అపర్యర్థకం

**42.** వాణి పూజ కొరకు పూలను కోసింది. ఈ వాక్యంలోని విభక్తి ప్రత్యయాలు వరుసగా

1) ద్వితీయ, చతుర్థీ 2) చతుర్థీ, పంచమీ 3) పంచమీ, చతుర్థీ 4) చతుర్థీ, ద్వితీయ

**43.** సంస్కృత, ప్రాకృతాల నుంచి పుట్టిన భాష

1) తత్సమం 2) తద్భవం 3) దేశ్యం 4) గ్రామ్యం

**44.** అతులిత మాధురీ మహిమ గలవాడని శ్రీకృష్ణదేవరాయలు ఇతడిని ప్రస్తుతించాడు.

1) తిమ్మన 2) ధూర్జటి 3) సూరన 4) భట్టు

**45.** 'సైదం' అనే పదానికి అర్థం

1) శనగ పిండి 2) బియ్యం పిండి 3) మినప పిండి 4) గోధుమ పిండి

**అపరిచిత గద్యం:**

జరాసంధుడు ఇరవై మూడు అక్షౌహిణుల సేనతో మధురా పట్టణం మీదకు దండెత్తి వచ్చాడు. అతడి గుర్రాల గుంపు యొక్క డెక్కల నుంచి పైకి రేగిన దుమ్ము మబ్బుల గుంపులా ఉంది. దొడ్డదైన మదపుటేనుల చెక్కిళ్ల నుంచి స్రవించే మదజల ధారలు వర్షజలధారలను పురుడించాయి. కదిలే రథ చక్రాల రోద ఘోరమైన ఉరుముల మోత అనిపించింది. వాడియైన శస్త్రాస్త్రాల పెనుకాంతులు మెరిసే మెరుపు తీగలను పోలినాయి. శత్రురాజుల శౌర్యమనే అగ్నిని చల్లార్చే వర్షాకాలం మాదిరి అతడి సైన్యం గోచరించింది.

**46.** శత్రురాజుల శౌర్యం

1) వర్షజలధారలు 2) మబ్బుల గుంపు 3) ఉరుముల మోత 4) అగ్ని

**47.** పైకి రేగిన దుమ్ము ఎలా ఉంది?

1) మెరుపుతీగ 2) జలధార 3) మబ్బుల గుంపు 4) గుర్రాల గుంపు

**48.** ఉరుముల మోత అనిపించడానికి కారణం

1) వర్షాకాలం 2) శస్త్రాస్త్రాలు 3) రథచక్రాలు 4) మదపుటేనుగులు

**49.** వర్షాకాలంలా గోచరించింది

1) జరాసంధుడు 2) జరాసంధుడి సైన్యం

3) శత్రురాజుల సైన్యం 4) మధురా పట్టణం

**అపరిచిత పద్యం:**

బలయుతుడైౖ వేళ నిజబంధుడు తోడ్పడు గాని యాతడే
బలము తొలంగేనేని తన పాలిట శత్రు, వదెట్లు పూర్ణుడై,
జ్వలనుడు కానగాల్చు తరి సఖ్యము జూపును వాయు దేవుడా
బలియుడు సూక్ష్మ దీపమగు పట్టున నార్పదెగాలి భాస్కరా?

**50.** ఈ పద్యం రాసిన కవి ఎవరు?

1) గోపన్న 2) మారద వెంకయ్య 3) బద్దెన 4) దాశరథి

**51.** ఈ పద్యంలోని అలంకారం

1) ఉపమ 2) రూపక 3) అతిశయోక్తి 4) దృష్టాంత

**52.** సూక్ష్మదీపం – ఏ సమాసం?

1) విశేషణ పూర్వపద కర్మధారయం 2) విశేషణ ఉత్తర పద కర్మధారయం

3) విశేషణ ఉభయ పద కర్మధారయం 4) ఉపమాన పూర్వపద కర్మధారయం

**53.** ఈ పద్యంలోని ఛంధస్సు

1) ఉత్పలమాల 2) చంపకమాల 3) మత్తేభం 4) శార్దూలం

**54.** ఆ బలియుడు అంటే

1) ఆయమదేవుడు 2) అగ్నిదేవుడు 3) ఆబంధువు 4) ఆత్మబంధువు

**55.** భాష అనే పదం ఏ ధాతువు నుంచి ఉత్పన్నమైంది?

1) బాష్ 2) బాస్ 3) భాస 4) భాస్య

**56.** అతిసులభంగా భావ గ్రహణకు తోడ్పడే భాషా నైపుణ్యం

1) శ్రవణం 2) భాషణం 3) పఠనం 4) లేఖనం

**57.** ఉత్తమ విద్యావిధానానికి ఆధారం

1) ఉద్దేశాలు 2) లక్ష్యాలు 3) లక్ష్యాలు, స్పష్టీకరణలు 4) అన్నీ

**58.** తెలుగు వాచకం ప్రధానంగా ఏ పఠనానికి ఉద్దేశింపబడింది?

1) క్షుణ్ణపఠనం 2) మౌనపఠనం 3) విస్తారపఠనం 4) ప్రకాశపఠనం

**59.** కిండర్ – గార్టెన్ అనే రెండు పదాలు ఏ భాషా పదాలు?

1) గ్రీకు 2) లాటిన్ 3) జర్మనీ 4) ఆంగ్లం

**60.** మూల్యాంకనంలో ఉపాధ్యాయుడు ఎక్కువగా ఉపయోగించే సాధనం ఏది?

1) ప్రశ్నావళి 2) క్యుములేటివ్ రికార్డు 3) ప్రశ్నపత్రం 4) పరిశీలన

**61.** Somebody introduced me to PC Sarkar.

(Change it into passive voice)

1) I had introduced to PC Sarkar.
2) I was introduced to PC Sarkar.
3) I have introduced to PC Sarkar.
4) All of the above

**62.** The teacher gave the children some books to read. (Passive voice of this sentence is)

1) The children were given some books by teacher to read.
2) Some books were given to the children by teacher to read.
3) 1 & 2 correct
4) None of the above

**63.** He painted the car black.

(If the above sentence is changed into passice voice then it is ...)

1) The cars was painted black by him.
2) The car is painted black by him.
3) The car was painted black by him.
4) All of the above

**64.** Does she sell rice?

(Choose the correct answer from options below)

1) Is rice sell by him?
2) Is rice sold by her?
3) Is rice sold by her
4) 1 & 3

**65.** Why are you writing this?

(Change it into passive voice)

1) Why is being written by you
2) Why is this being written by you?
3) Why are this being written by you?
4) Why were this being written by you?

**66.** Let the police be called

(Active voice of the above sentence is ...)

1) Let the police called
2) Let the police be call
3) Called the police
4) Call the police

**67.** You are advised to work hard

(Identify the correct active voice)

1) work hard
2) worked hard
3) works hard
4) working hard

**68.** Please give some money?

(Change it into passive voice)

1) you were requested to give some money.
2) you are requested to give some money.
3) you are advised to give some money.
4) All of the above

**69.** Do you buy mangoes?

(Change it into passive voice)

1) Mangoes are bought by you?
2) Were mangoes bought by you?
3) Are mangoes bought by you?
4) Was mangoes bought by you?

**70.** Was a bus hired by them?

(Change it into active voice)

1) Did they hiring a bus?
2) Did they hires a bus?
3) Did they hire a bus?
4) Did they hired a bus?

**71.** You should drink a plenty of water in summer.

The above sentence shows

1) order, command
2) obligation
3) suggestion, advise
4) possibility

**72.** Sita listens to news ....., ..... radio.

Fill in the blanks with suitable preposition and article.

1) in, the
2) on, a
3) on, the
4) by, a

**73.** She named him Suresh.

(Change it into passice voice)

1) He were named Suresh.
2) He was named Suresh.
3) He is named Suresh.
4) None of the above

**74.** The word Himalaya is .....

1) Collective noun
2) An abstract noun
3) A common noun
4) Proper noun

**75.** Let us go ......, ...... hillock.

Fill in the blank with suitable preposition and article.

1) top, an
2) up, the
3) about, an
4) onto, a

**76.** Unless you work hard, you ...... in your life.

Fill in the blank with suitable verb form.

1) will succeed
2) will not succeed
3) do not succeed
4) would not succeed

**77.** Identify the correct sentence.

1) Being a hot day, we ate ice cream.
2) Ravi is not understanding the lesson.
3) Ravi is tallest boy in the class.
4) Ravi is taller than I.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**78.** This stone can ....

Fill in the blank with suitable option.

1) being lifted by him
2) be lifted by he
3) be lifted by they
4) be lifted by him

**79.** We shall give this one?

(Change it into passive voice)

1) This one will be given by us.
2) This one shall been given by us.
3) This one should given by us.
4) None of the above

**80.** You are advised .....

Identify the correct phrase to fill in the blank.

1) to got out
2) to get out
3) too get out
4) got up

**81.** "Please help me"

(Change it into Indirect Speech)

1) You are ordered to help me.
2) You are suggested that please help me.
3) You are requested to help me.
4) 1 & 2

**82.** Friend asked ....

Identify the correct Indirect Speech sentence to fill in the blank.

1) If I were learning english
2) If I learning english
3) If I are learnining english
4) If I was learning english

**83.** The girl asked him if ......

Identify the correct set of words to fill in the blank.

1) he can sing a song
2) he could sing a song
3) she can sing a song
4) none of above

**84.** Change the narration.

He said, "May God might pardon that sinner".

1) He asked that God might pardon that sinner
2) He prayed that God might pardon that sinner
3) He prayed that God might pardon this sinner
4) None of these

**85.** She asked me "what is your name".

Choose the correct answer from the options below.

1) She asked me what my name was.
2) She asked me what my name was?
3) She asked me what my name is.
4) She asked me why my name was.

**86.** Substitution tables is a technique used in ......

(Choose the correct option to fill in the blank)

1) The direct method 2) The audio lingual method

3) The GT method 4) Bilingual method

**87.** We teach supplementary reader for

1) learning pronunciation 2) learning syntax

3) extensive reading 4) intensive reading

**88.** Searching for a specific information in a dictionary is an example for ......

1) extensive reading 2) scanning

3) skimming 4) reading aloud

**89.** A dipthong could be described as a combination of .....

1) two consonant sounds 2) a consonant, an vowel

3) two pure vowels 4) two consonants clusters

**90.** Information transfer takes place in ........ directions.

1) one 2) two 3) three 4) four

**91.** కిందివాటిలో సరికానిది.

1) థీమాటిక్ పటాలు ఒక విషయానికి మాత్రమే పరిమితం.

2) సామాజిక, ఆర్థిక అంశాలను చూపించడానికి పటంలో చుక్కలు, గీతలు, సంకేతాలు లాంటివి ఉపయోగిస్తారు.

3) పటాల్లో చెరువులు, నదులను చూపడానికి ముదురు నీలం రంగును ఉపయోగిస్తారు.

4) డచ్ కార్టోగ్రఫీ పితామహుడు గెరార్డస్ మెర్కేటర్.

**92.** భూమి ఉపరితలం ద్వారా ఉత్తర దక్షిణ ధ్రువాలను కలిపే ప్రధాన రేఖ

1) అక్షం 2) అక్షాంశం – భూమధ్య రేఖ

3) అక్షాంశం – ధ్రువాలు 4) రేఖాంశం – గ్రీనిచ్

**93.** కిందివాటిలో సరికాని జత.

1) మహబూబ్‌నగర్ జిల్లాలో బాలాఘాట్ కొండలు ఉన్నాయి.

2) కరీంనగర్ జిల్లాలో కందికల్ కొండలు ఉన్నాయి.

3) అనంతగిరి గుట్టలు వికారాబాద్ (రంగారెడ్డి)లో ఉన్నాయి.

4) సాత్‌మల కొండలు నిజామాబాద్‌లో ఉన్నాయి.

**94.** 'స్వయం మట్టి మార్పిడి నేలలు' అని వేటిని అంటారు?

1) అన్ని రకాల పంటలు పండే ఒండ్రునేలలు 2) పత్తి నేలలు

3) తేలిక పాటి నేలలు అయిన ఎర్రనేలలు 4) సముద్రాలకు ఆనుకుని ఉన్న ఇసుక నేలలు

**95.** వాతావరణంలో అదృశ్య రూపంలో ఉన్న నీటి ఆవిరి

1) బాష్పీభవనం 2) జలచక్రం

3) అవపాతం 4) ఆర్ద్రత

**96.** కిందివాటిలో సరైనదాన్ని గుర్తించండి.

1) నీరటి – ఉద్యానవన సంరక్షకులు

2) షమాన్లు – చేతబడి చేసేవారు

3) పట్ల – గ్రామపెద్ద

4) సెడ్నా – ఎస్కిమోలు ఉపయోగించే హర్పూన్ లాంటి ఆయుధం

**97.** ప్రతిరోజు సముద్రంలో నీటిమట్టం లయబద్ధంగా పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?

1) తరంగాలు 2) ప్రవాహాలు 3) పోటుపాటులు 4) సునామీ

**98.** గల్ఫ్‌స్ట్రీమ్ ఏ ఖండాంతరాలను తాకుతూ పయనిస్తుంది?

1) అమెరికా 2) ఆసియా 3) ఆఫ్రికా 4) ఐరోపా

**99.** కిందివాటిలో హరిత గృహాలకు సంబంధించి సరికానిది.

1) కృత్రిమ గృహాలు

2) కృత్రిమ వాతావరణం కల్పించడానికి ఉద్దేశించినవి

3) ఉష్ణమండల ప్రాంతాల్లో ఇవి అవసరం

4) కూరగాయలు, పళ్లను పండించడానికి

**100.** భూవికిరణాన్ని అడ్డుకునే వాయువు

1) ప్రాణ వాయువు 2) ఉదజని 3) బొగ్గుపులుసు వాయువు 4) నత్రజని

**101.** పురాజీవ మహాయుగంలో వెజినర్ ప్రకారం సంఘటిత ఖండం పేరు-

1) పాంథాలసా 2) అంగారా 3) టెథిస్ 4) పేంజియా

**102.** బుష్‌మెన్‌లు నివసించే ప్రాంతం-

1) అటకామా ఎడారి 2) కలహారి ఎడారి 3) ఆస్ట్రేలియా 4) సహారా ఎడారి

**103.** లిగ్నైట్ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం-

1) కర్ణాటక 2) తమిళనాడు 3) రాజస్థాన్ 4) ఆంధ్రప్రదేశ్

**104.** భారతదేశం తీరరేఖ పొడవు-

1) 6100 కి.మీ. 2) 7516 కి.మీ. 3) 5422 కి.మీ. 4) 2094 కి.మీ.

**105.** నైరుతి రుతుపవనాల కాలం-

1) జూన్ - సెప్టెంబరు

2) అక్టోబరు - నవంబరు

3) డిసెంబరు - ఫిబ్రవరి

4) మార్చి - మే

**106.** టిబెట్ పీఠభూమి ఏ రకమైన పీఠభూమి?

1) పర్వతపాద పీఠభూమి

2) పర్వతాంతర పీఠభూమి

3) లావా పీఠభూమి

4) గిరిపద పీఠభూమి

**107.** భారత్‌లో అతిపెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం-

1) భిలాయ్ 2) బొకారో 3) రూర్కెలా 4) దుర్గాపూర్

**108.** 'గర్జించే నలబదిలు' ఏ పవనాలతో కూడి ఉంటాయి?

1) ప్రపంచ పవనాలు

2) అస్థిర పవనాలు

3) వ్యాపార పవనాలు

4) ధ్రువతూర్పు పవనాలు

**109.** పెరూ శీతల ప్రవాహం ఫలితంగా ఏర్పడిన ఎడారి-

1) కలహారి 2) అటకామా 3) సహారా 4) ఆస్ట్రేలియా

**110.** 'U' ఆకారపు లోయలు వేటి ఫలితంగా ఏర్పడతాయి?

1) నదులు 2) హిమనీనదాలు 3) పవనాలు 4) తరంగాలు

**111.** రాత్రి, పగలు సమానంగా ఉండే రోజులు

1) జూన్ 21, మార్చి 21 2) మార్చి 21, డిసెంబరు 22

3) సెప్టెంబరు 23, మార్చి 21 4) సెప్టెంబరు 23, జూన్ 21

**112.** భ్రమణ సమయం కంటే వార్షిక నిడివి తక్కువ ఉండే గ్రహం-

1) భూమి 2) శుక్రుడు 3) అంగారకుడు 3) నెప్ట్యూన్

**113.** కిందివాటిలో సరికానిది.

1) జిగ్‌సాగుజికి రెండు ఖండాల ఆకృతులను తెలియజేస్తుంది.

2) మెరిడియానస్ – లాటిన్ పదం.

3) ఎర్‌లో అనే గ్రీకు పదానికి అర్థం మట్టి, పొడినేల.

4) హైడ్రోస్ఫియర్ అనే పదం – హ్యూడర్ (హదర్) అనే లాటిన్ పదం నుంచి వచ్చింది.

**114.** ఇనుము, లోహమిశ్రమాలు, బంగారం లాంటి భార పదార్థాలు భూమి ఏ పొరలో ఉంటాయి?

1) భూపటలం (0 – 100 కి.మీ.) 2) భూప్రావారం (100 – 2900 కి.మీ.)

3) బయటి కేంద్ర మండలం (2900 – 5100 కి.మీ.) 4) లోపలి కేంద్ర మండలం (5100 – 6376 కి.మీ.)

**115.** కిందివాటిలో 'యాంటీ మెరిడియన్' అని దేన్ని పిలుస్తారు?

1) భూమధ్యరేఖ 2) 180° రేఖాంశం 3) 0° గ్రీనిచ్ రేఖాంశం 4) ధ్రువాలు

**116.** దిల్లీ సమీపంలోని కుతుబ్‌మీనార్ ప్రాంగణంలో ఉన్న మెహరోలి ఉక్కుస్తంభ శాసనం ఎన్ని వేల సంవత్సరాల కాలం నాటిది?

1) 1800 2) 1600 3) 1700 4) 1500

**117.** అక్బర్ ఆర్థిక మంత్రి ఎవరు?

1) బీర్బల్ 2) తాన్‌సేన్ 3) భైరాంఖాన్ 4) రాజాతోడర్‌మల్

**118.** అల్లమ్మ ప్రభువు, అక్కమహాదేవి ఎవరి సహచరులు?

1) బసవన్న 2) పెరియాళ్వారు 3) రామానందుడు 4) రావిదాస్

**119.** జాతక కథలు కింది ఏ మతానికి చెందినవి?

1) జైనం 2) బౌద్ధం 3) శైవం 4) వైష్ణవం

**120.** వనపర్తి సంస్థానంలో 'సరళాసాగర్' ను ఎవరు నిర్మించారు?

1) రామకృష్ణరావు 2) రాజారామేశ్వరరావు

3) బహిరి గోపాలరావు 4) పావురం రంగాచార్యులు

**121.** 'పర్వతం మీద ప్రసంగం' ఎవరి రచన?

1) క్రీస్తు 2) మహ్మద్ ప్రవక్త 3) సెయింట్ థామస్ 4) బాబా ఫరీదు

**122.** చోళుల కాలం నాటి ఉత్తరమేరూల్ శాసనం ప్రకారం ఎంత వయసు ఉన్నవారు సభలో సభ్యులుగా అర్హులు?

1) 25 – 60 2) 30 – 70 3) 35 – 70 4) 35 – 75

**123.** కాకతీయుల దైవం

1) కాకతమ్మ 2) విరూపాక్షుడు 3) స్వయంభూశివుడు 4) వరాహవిష్ణువు

**124.** హైదరాబాద్ నగర వాస్తుశిల్పి ఎవరు?

1) మీర్‌మోమిన్ అస్తరాబాది 2) హజరత్ హుస్సేన్ షావాలి

3) మహ్మద్ కులీకుతుబ్‌షా 4) హయత్ బక్షిబేగం

**125.** దక్కన్ నవాబుగా ఎవరిని నియమించి డూప్లే మచిలీపట్నం, పాండిచ్చేరి ప్రాంతాలను పొందాడు?
1) వాజీర్‌జంగ్ 2) అన్వరుద్దీన్ 3) ముజఫర్‌జంగ్ 4) మీర్‌జాఫర్

**126.** సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్‌లోని ఏ కోటను నిర్మించి రాజధాని చేసుకున్నాడు?
1) చేర్యాల 2) తాటికొండ 3) ఖిలాషపూర్ 4) వరంగల్‌కోట

**127.** తెలంగాణలో సాయుధ పోరాటం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1945 2) 1946 3) 1947 4) 1948

**128.** 'నిజాం ఆంధ్రమహాసభ' ను ఎప్పుడు స్థాపించారు?
1) 1930 2) 1932 3) 1933 4) 1935

**129.** 1929 శారదా చట్టం ద్వారా ఆడపిల్లల వివాహ కనీస వయసును ఎంతకు పెంచారు?
1) 10 2) 12 3) 14 4) 18

**130.** సుభాష్ చంద్రబోస్ ఎప్పుడు కోహిమా భారతజెండాను ఎగరవేసి 'ఢిల్లీ పదండి' అనే నినాదాన్ని ఇచ్చారు?
1) 1943 మార్చి 2) 1945 ఆగస్టు 3) 1943 అక్టోబరు 4) 1944 మార్చి

**131.** 12 మంది సైనిక సభ్యులున్న 'Revolutionary Command' గల దేశం ఏది?
1) జింబాబ్వే 2) బర్మా 3) లిబియా 4) బంగ్లాదేశ్

**132.** కిందివాటిలో తప్పుగా ఉన్నదేది?
1) 1920లో అమెరికాలో శ్వేత జాతి మహిళలకు ఓటు హక్కు కల్పించారు.
2) 1917లో సోవియట్ రష్యా సార్వత్రిక ఓటు హక్కును ప్రసాదించింది.
3) 1893లో తమ దేశ ప్రజలందరికీ న్యూజిలాండ్ ఓటు హక్కును కల్పించింది.
4) 1935లో అమెరికా నల్లజాతి పౌరులకు ఓటుహక్కును ఇచ్చింది.

**133.** తెలంగాణ రాష్ట్ర శాసనసభలోని సభ్యుల సంఖ్య ఎంత?
1) 119 2) 112 3) 175 4) 58

**134.** BMI ప్రకారం ఒక వ్యక్తి బరువును అతడి ఎత్తు వర్గంతో భాగించగా 18 పాయింట్లు వచ్చాయి. అతడు ఏ స్థితిలో ఉన్నాడు?
1) అధిక కొవ్వును కలిగి ఉన్నాడు 2) పోషకాహార లోపంతో ఉన్నాడు
3) పోషకాహార లోపంతో లేడు 4) అధిక కొవ్వు లేదు

**135.** సమీప ద్రవ్యానికి ఉదాహరణ పేర్కొనండి.
1) హుండి 2) నాణేలు 3) కాగితపు ద్రవ్యం 4) అన్నీ

**136.** భారతదేశంలో రైతులు ఏ మార్గాల ద్వారా రుణాలను పొందుతున్నారు?
1) నియత మార్గాలు 2) సంస్థాగత మార్గాలు
3) అనియత మార్గాలు 4) వాణిజ్య బ్యాంకులు

**137.** 'Jeorge Stevenson' రూపొందించిన చలన శక్తి యంత్రం ఎక్కడ నుంచి మొదటగా బయలుదేరింది?
1) వాషింగ్టన్ 2) మాంచెస్టర్
3) న్యూయార్క్ 4) లివర్‌పూల్

**138.** కిందివారిలో భవిష్యనిధి ఎవరికి ఉంటుంది?
1) వ్యవసాయదారులకు 2) పారిశ్రామిక కార్మికులకు
3) భవననిర్మాణ కార్మికులకు 4) వాహన చోదకులకు

**139.** 'భావి జీవన మార్గాన్ని నిర్ణయించుకోవడం' అనే ఆశయం కింది విషయానికి చెందింది.

1) చరిత్ర 2) భౌగోళిక శాస్త్రం 3) పౌరశాస్త్రం 4) అర్థశాస్త్రం

**140.** జ్ఞానాత్మక రంగంలో లక్ష్యాలు వరుసగా...

1) జ్ఞానం – అవగాహన – విశ్లేషణ – వినియోగం – సంశ్లేషణ – మూల్యాంకనం

2) జ్ఞానం – వినియోగం – అవగాహన – విశ్లేషణ – సంశ్లేషణ – మూల్యాంకనం

3) జ్ఞానం – అవగాహన – వినియోగం – విశ్లేషణ – సంశ్లేషణ – మూల్యాంకనం

4) జ్ఞానం – అవగాహన – వినియోగం – సంశ్లేషణ – విశ్లేషణ – మూల్యాంకనం

**141.** కిందివాటిలో సరికానిది.

1) సిలబస్, కరికులం రెండూ సమానమైన అర్థాన్నిచ్చేవి

2) విద్యాప్రణాళిక విశాలమైంది

3) పాఠ్యక్రమం, విద్యాప్రణాళిక నుంచి ఆవిర్భవిస్తుంది

4) విద్యాప్రణాళిక లక్ష్యం ప్రధానమైంది, పాఠ్యక్రమాల విషయం వస్తు ఆధారమైంది

**142.** ఇటీవల జరిగిన జనాభా లెక్కలను పరిశీలించిన విద్యార్థి 'జనన, మరణాల రేట్లు సమానంగా ఉన్నాయి' అని వ్యాఖ్యానించడం ద్వారా నెరవేరిన లక్ష్యం

1) వినియోగం 2) జ్ఞానం 3) విశ్లేషణ 4) సాంశీకరణ

**143.** మోరిసన్ రూపొందించిన బోధనా సోపానాల్లో విద్యార్థికి యూనిట్‌పై ఉండే పూర్వజ్ఞానాన్ని పరీక్షించే సోపానం

1) వ్యవస్థీకరణ 2) అన్వేషణ 3) వివరణ 4) సాంశీకరణ

**144.** సూక్ష్మబోధనా చక్రంలో పునఃబోధన తర్వాత ఉండేది

1) పునఃచర్చ 2) పునఃపరిపుష్టి 3) బోధన 4) పరిపుష్టి

**145.** సెకండరీ విద్యాకమిషన్ పాఠ్య ప్రణాళికను రూపొందించడానికి సూచించిన సూత్రం కానిది

1) అనుభవాల సాకల్య సూత్రం 2) పరిపూర్ణ ప్రవర్తనా రీతుల సూత్రం

3) వైవిధ్యతా సామ్యతా సూత్రం 4) విరామకాల వినియోగ శిక్షణా సూత్రం

**146.** ఆఫ్రికా ఖండంలోని సహారా ఎడారిని ప్రపంచ పటంలో ఏ రంగుతో సూచిస్తారు?

1) ఎరుపు 2) తెలుపు 3) నలుపు 4) పసుపు

**147.** మట్టిరోడ్డు, కంకర రోడ్లను పటంలో ఏ విధంగా సూచించవచ్చు?

1) చుక్కల ద్వారా 2) తిన్నని రేఖల ద్వారా

3) వంపు రేఖల ద్వారా 4) గీతల ద్వారా

**148.** కిందివాటిలో పురావస్తు సంబంధమైన ఆధారాల వర్గీకరణకు చెందనిది

1) అశోకుడు వేయించిన శిలాశాసనాలు 2) షాజహాన్ కట్టించిన తాజ్‌మహల్

3) సముద్రగుప్తుడి కాలంలోని వివిధ రకాల నాణేలు 4) కాళిదాసు రాసిన అభిజ్ఞాన శాకుంతలం

**149.** "ప్రపంచంలోని దేశాలు, వ్యక్తులు ఒకరిపై ఒకరు; ఒకదేశంపై మరో దేశం ఎలా ఆధారపడి ఉన్నాయో తెలియజేసేది సాంఘిక శాస్త్రం" అని అన్నది

1) మైఖలీన్ 2) జె.ఎం.ఫారస్టర్ 3) వెస్లీ 4) ఎం.పి.ముఫత్

**150.** 1 సెం.మీ. = 100 మీ. ఉన్న స్కేలును ఎంచుకుని తన గ్రామ పటాన్ని గీయదలచిన విద్యార్థి ఇంటికి, పాఠశాలకు మధ్య దూరం 2 కి.మీ. ఉంది. అయితే అతడు తన ఇంటిని ఒకటో సెం.మీ. వద్ద సూచిస్తే పాఠశాలను ఏ సెం.మీ. వద్ద సూచించాలి?

1) 10 సెం.మీ. 2) 15 సెం.మీ. 3) 20 సెం.మీ. 4) 25 సెం.మీ.

www.eenadupratibha.net

## ANSWERS

1-2; 2-3; 3-4; 4-4; 5-4; 6-3; 7-3; 8-2; 9-3; 10-3; 11-3; 12-3; 13-2; 14-3; 15-2; 16-1; 17-4; 18-3; 19-3; 20-4; 21-4; 22-2; 23-1; 24-2; 25-3; 26-1; 27-3; 28-3; 29-4; 30-1; 31-4; 32-3; 33-2; 34-4; 35-4; 36-3; 37-1; 38-2; 39-2; 40-1; 41-4; 42-4; 43-2; 44-2; 45-4; 46-4; 47-3; 48-2; 49-2; 50-2; 51-4; 52-1; 53-2; 54-2; 55-1; 56-1; 57-1; 58-3; 59-3; 60-1; 61-4; 62-3; 63-3; 64-2; 65-2; 66-4; 67-1; 68-2; 69-3; 70-3; 71-3; 72-3; 73-2; 74-4; 75-2; 76-2; 77-4; 78-4; 79-1; 80-2; 81-3; 82-4; 83-2; 84-2; 85-1; 86-2; 87-3; 88-2; 89-3; 90-2; 91-3; 92-4; 93-2; 94-1; 95-4; 96-3; 97-3; 98-1; 99-2; 100-3; 101-4; 102-2; 103-2; 104-2; 105-1; 106-2; 107-2; 108-3; 109-2; 110-2; 111-3; 112-2; 113-4; 114-4; 115-2; 116-3; 117-4; 118-1; 119-2; 120-2; 121-3; 122-3; 123-3; 124-1; 125-1; 126-3; 127-2; 128-1; 129-3; 130-4; 131-3; 132-4; 133-1; 134-2; 135-1; 136-3; 137-4; 138-2; 139-4; 140-3; 141-1; 142-1; 143-2; 144-2; 145-2; 146-4; 147-2; 148-4; 149-2; 150-3.

**(ఈ ప్రశ్నపత్రాన్ని హనుమకొండ (వరంగల్)లోని భవితశ్రీ అకాడెమీ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net

www.eenadupratibha.net